ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కలీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 29 అక్టోబరు , 2026 | పేజీలు :08



బిక్కవాగు కనువిందు

ప్రజాపక్షం/గన్నేరువరం : గన్నేరువరం మండలంలోని చొక్కారావుపల్లె గ్రామ పరిధిలోని బిక్కవాగు ప్రాంతం ప్రకృతి సౌందర్యంతో కనువిందు చేస్తోంది. వాగు ఇరువైపులా తెల్లటి పూలు వికసించి ఉండడంతో ఈ ప్రాంతం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. వాగు ఒడ్డున విస్తరించి ఉన్న తెల్లటి పూల మధ్య నుంచి చిన్నపాటి నీటిధార ప్రవహిస్తుండడంతో ఈ దృశ్యం ప్రకృతి శోభను సంతరించుకొని ఎంతో రమణీయంగా కనిపిస్తుంది. కనువిందు చేస్తున్న ఈ దృశ్యాలు ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఈ పూల సౌందర్యం స్థానికులతో పాటు ప్రకృతి ప్రేమికులను, మానసదేవి దేవాలయం వెళ్లే భక్తులను మంత్రముగ్దులను చేస్తోంది.



బియ్యం ధరల నియంత్రణకు సహకరించాలి

- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- అనవసర అపోహలు, వదంతులను వ్యాప్తి చేయవద్దు
- రైస్‌మిల్లర్లు, ట్రేడర్లతో సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాపక్షం/నిజామాబాద్ : బియ్యం ధరలను నియంత్రణలో ఉంచేందుకు రైస్‌మిల్లర్లు, బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బియ్యం నిల్వలు, సరఫరా, విక్రయాల విషయంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టించి బియ్యం ధరలను పెంచేందుకు ప్రయత్నించినా అక్రమ నిల్వలకు పాల్పడినా సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమణకు పాల్పడే ట్రేడర్ల లైసెన్స్‌లు రద్దు చేసేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం రైస్‌మిల్లర్లు, ట్రేడర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. స్వేచ్ఛ విపణిలో బియ్యం ధరలు, వాటి క్రయ విక్రయాలు, సన్నబియ్యం సేకరణ స్టాక్ వివరాలు తదితర అంశాలపై వారితో చర్చించి మాట్లాడారు. ప్రజలకు నిత్యావసరమైన బియ్యం సరసమైన ధరలకు అందుబాటులో ఉండేలా తరువాయి 2లో



మెగా మాక్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ –2026 విజేతలకు నగదు బహుమతుల ప్రదానం

ప్రజాపక్షం/పెద్దపల్లి : పోలీసు ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతను ప్రోత్సహించే లక్ష్యంతో యువశక్తి పెద్దపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా మాక్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ – 2026 విజేతలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు.ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా రూ.10,000, రెండవ బహుమతిగా రూ.5,000, మూడవ బహుమతిగా రూ.2,000 చొప్పున నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ అభ్యర్థులు మరింత కష్టపడి చదివి, పట్టుదలతో సాధన చేసి తెలంగాణ రాష్ట్ర పోలీసు విభాగంలో ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఇలాంటి మాక్ పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని, అభ్యర్థులు తమ సామర్థ్యాన్ని గుర్తించి లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్, కలెక్టర్ జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, యువశక్తి నిర్వాహకుడు, అంతర్జాతీయ పర్వతారోహకుడు లెంకల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. యువతలో పోటీ పరీక్షల పట్ల అవగాహన పెంపొందించడం, వారి ప్రతిభను గుర్తించడం, పోలీసు ఉద్యోగాల సాధనకు ప్రోత్సాహం అందించడం లక్ష్యంగా యువశక్తి పెద్దపల్లి చేపట్టిన ఈ కార్యక్రమం అభ్యర్థులకు ప్రేరణనిచ్చింది.



1064 టోల్ ఫ్రీ నెంబర్‌తో అవినీతికి అడ్డుకట్ట

అదనపు కలెక్టర్ శ్రీరాములు

2

పోలీస్ స్టేషన్‌లో సిపి వార్షిక తనిఖీలు



2



జాతీయస్థాయి సెస్టోబాల్ పోటీలకు ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయి సెస్టోబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. సెస్టోబాల్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. యువత ఈ క్రీడ పట్ల చాలా ఉత్సాహం చూపెడుతున్నారని వివరించారు. క్రీడలు శారీరకంగా అభివృద్ధి ఉంటుందని, పోటీతత్వాన్ని సైతం అలవర్చుకోవచునని తరువాయి 2లో...

బియ్యం ధరల నియంత్రణకు సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మార్కెట్‌లో బియ్యం లభ్యత, ధరల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ బియ్యం క్రయ విక్రయాల్లో ఎలాంటి అంతరాయాలు ఏర్పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నప్పటికీ కొరత ఉన్నట్లు చూపించటం, ఉద్దేశ్య పూర్వకంగా సరఫరాను తగ్గించడం, ధరలను కృత్రిమంగా పెంచేందుకు ప్రయత్నించటం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. బియ్యం ధరలు, నిల్వలు సరఫరాకు సంబంధించి ప్రజల్లో అనవసర ఆందోళన కలిగించే రీతిలో అపోహలు, వదంతులను వ్యాప్తి చేయవద్దని కలెక్టర్ కోరారు. మార్కెట్‌లో ధరల స్థిరత్వాన్ని కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదులు అందిన వెంటనే తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, అధికారులు, రైస్‌మిల్లర్లు, ట్రేడర్లు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో సిపి వార్షిక తనిఖీలు

పోలీసింగ్ వ్యవస్థ మరింత పటిష్టం కావాలని దిశానిర్దేశం

ప్రజాపక్షం/కొత్తపల్లి : కరీంనగర్ త్రి టౌన్ పోలీస్ స్టేషన్‌ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. స్టేషన్‌కు విచ్చేసిన కమీషనర్‌కు కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకట స్వామి, త్రీ టౌన్ ఇన్స్‌పెక్టర్ తిరుమల్ పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ బలగాల గౌరవ వందనాన్ని సీపీ స్వీకరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్‌లోని పలు విభాగాలను, రికార్డులను కమీషనర్ సమగ్రంగా పరిశీలించారు. సిబ్బంది వారి విధులు, క్షేత్రస్థాయి పనితీరు అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో మరింత పారదర్శకంగా వేగం పెంపొందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్టేషన పరిసరాల పరిశుభ్రత, కేస్ ప్రాపర్టీ భద్రత, రికార్డుల క్రమబద్దీకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చేరాలు, ఇతర అధికారులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. అభివృద్ధి చెందిన దేశాలలో చాలా ప్రాముఖ్యత ఇస్తారని మన భారతదేశంలో సైతం సెస్టోబాల్ క్రీడకు తగిన ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. అనంతరం విజేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి జాతీయస్థాయి పోటీలలో సైతం అద్భుతమైన ప్రతిభ చాటి తెలంగాణ రాష్ట్ర కీర్తిని వ్యాప్తి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళేశ్వరాన్ని నిర్లక్ష్యం చేస్తే రైతులకు నష్టమే

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



ప్రజాపక్షం/పెగడపల్లి : కాళేశ్వరం ప్రాజెక్టులో మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేసి, కన్నెపల్లి పంపింగ్ స్టేషన్ ద్వారా నీటిని ఎత్తిపోసి రైతులకు సాగునీరు అందించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పెగడపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణా రావుతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక ముఖ్యమంత్రి తలుచుకుంటే రాష్ట్ర రూపురేఖలను ఎలా మార్చవచ్చో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ తన పాలనలో చేసి చూపించారని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర రైతాంగానికి పలువురు సంవత్సరాలపాటు సాగునీరు అందిందని గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.ఈ సమావేశంలో ఇరుగురాల ఆనందం, లోక మల్లారెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్, రాజు ఆంజనేయులు, కాశెట్టి వీరేశం, వీర వేణి రాజమల్లు, మడిగెల తిరుపతి, నాగుల రాజశేఖర్, భోగ లక్ష్మీ నారాయణ, పలుమారు విజయ్ యాదవ్, కామాద్రి అరుణ్, ఏడుమ్యాకల పద్మ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి అన్నారు. బుధవారం సర్కిల్ పరిధిలోని సుల్తానాబాద్, జూలపల్లి, ఎలిగేడు, పొత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్, పోలీసులు సిఐ పోన్నమనేని రంజిత్ రావు ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సైకిల్ ర్యాలీను తెలంగాణ చౌరస్తా నుండి డీసీపీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ర్యాలీ తాసిల్ కార్యాలయం, సివిల్ ఆస్పత్రి, శివాలయం,పాత జెండా, పోలీస్ స్టేషన్, రాజీవ్ రహదారి నుండి పూసాల ఎక్స్ రోడ్ నుండి వివేకానంద స్కూల్ వరకు చేరిన ర్యాలీ అనంతరం తిరిగి తెలంగాణ చౌరస్తాకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్సైలు చంద్రకుమార్,మధుకర్,గట్ల సుధాకర్,సర్కిల్ పరిధిలోని పోలీస్ లతోపాటు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, సుల్తానాబాద్ మండల పాత్రికేయులు,క్రీడాకారులు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

1064 టోల్ ఫ్రీ నెంబర్‌తో అవినీతికి అడ్డుకట్ట

ప్రజాపక్షం/పెద్దపల్లి : 1064 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని ఆవరణలో అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు అవినీతి నిరోధక వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా అధికారులు తహసిల్దారులు సిబ్బందిచే అవినీతి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు ,ఆ హక్కును లంచంతో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది, జిల్లా అధికారులు తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

బాలల భద్రత సమాజ బాధ్యత

సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్



ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ : ప్రతి చిన్నారికి సురక్షిత మైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ అన్నారు. సురక్షిత్ బచ్పన్ అభియాన్‌లో భాగంగా బుధవారం మంకమ్మతోట దస్గర్‌వాడి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోక్సో చట్టం 2012 బాలలను లైంగిక వేధింపులు, దాడుల నుంచి రక్షిస్తుందని తెలిపారు. పిల్లలు తమకు ఎదురయ్యే వేధింపుల గురించి భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. బాలలపై నేరాలు జరిగినట్లు తెలిసినా అనుమానం కలిగినా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని బాధితుల గోప్యతను కాపాడాలని పేర్కొన్నారు. బాలల రక్షణకు కుటుంబాలు, విద్యా సంస్థలు, పోలీసులు, న్యాయ వ్యవస్థ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఏ.కిరణ్ కుమార్, టుటోన్ ఎస్సై నరేష్ రెడ్డి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎలుగు తన్మయి, మర్రి భావన, ప్రధానోపాధ్యాయురాలు గొట్టే ప్రమోద, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవలే మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను, అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకుడిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం పరామర్శించారు. మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన మారం పద్మ, మల్లన్న పేట గ్రామానికి చెందిన నమిలికొండ లక్ష్మయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసాలకు వెళ్లిన కొప్పుల ఈశ్వర్ మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా వెనుగుమట్ల గ్రామానికి చెందిన పోతంశెట్టి వజ్రమ్మ, గుర్ల గంగవ్వ, కేతవేణి గాయత్రి ఇటీవలే పలు కారణాలతో మృతి చెందగా.. వారి కుటుంబాలను కూడా కలిసి మాజీ మంత్రి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధీమా కల్పించారు.
మండలంలోని గోవిందు పల్లె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్కు మల్లారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి గృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకుంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్, మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,సర్పంచ్‌లు సిద్దంకి లక్ష్మీ మల్లారెడ్డి,గోలి గంగారెడ్డి,గందె వెంకట మాధవరావు, కచ్చు కొమురయ్య,బల భక్తుల కిషన్,తొట్ల లక్ష్మీ రాజం,కందుకూరి సత్తయ్య, మారంపల్లి బాబు,ఆ వారి చందు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.59.97 లక్షలు

ప్రజాపక్షం/ధర్మపురి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ ఏడాది జూన్ 23 నుంచి అక్టోబర్ 28 వరకు 127 రోజుల పాటు భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలను లెక్కించగా మొత్తం రూ.59,97,771 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు. హుండీ లెక్కింపులో భాగంగా మిశ్రమ బంగారం 42 గ్రాములు, మిశ్రమ వెండి 3 కిలోల 400 గ్రాములు, విదేశీ నాణేలు 40ఆదాయంగా లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ ఎస్.శ్రీనివాస్ దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు, సిబ్బంది, సేవా బృందాల సభ్యులు పాల్గొన్నారు.

ఆలయనిర్మాణానికి రూ.2లక్షల విరాళం

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : మండలంలోని రేణుకామాత ఆలయ నిర్మాణానికి మండల సంఘం అధ్యక్షులు గంట కార్తిక్ గౌడ్ లహరి దంపతులు రూ.2,00,016 రూపాయలు అందించారు. బుధవారం గౌడ కులస్థులు హర్షం వ్యక్తం చేస్తూ కీర్తి శేషులు గంట నాగరాజు లక్ష్మి కుమారుడైన కార్తిక్ దంపతులకు, అభినందించారు. ఆలయ నిర్మాణానికి పెద్ద మనసు చేసుకుని భారీగా విరాళం ఇచ్చి నందుకు హర్షించారు. భక్తులు, దాతలు తమవంతు సహకారం అందించినందుకు సంతోషించారు. వారు సుఖసంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : రాజన్న సిరిసిల్లా జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించాలని బీజేపి మండల అధ్యక్షులు రేపాకరాంచంద్రారెడ్డి అన్నారు.బుధవారం పాతబస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. గంటసేపు నినదించారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్నాను విరమింప చేశారు. బీజేపి నాయకులు దాసరి గణేష్, గంట బాలకృష్ణ, బీజేపి నాయకులు వెంట ఉన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : కళాశాల విద్యార్థులు క్రమశిక్షణతో పాటు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.పద్మావతి అన్నారు. బుధవారం కళాశాలలో యూనిఫాం, షూస్, బెల్టులు అందించారు. ఇలాంటి సౌకర్యాలు కళాశాలలో ఉన్నయన్నారు. ప్రభుత్వం అందించే ఉన్నత విద్య, సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. కష్టపడి చదివి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్యాతం సత్యనారాయణ, వాసర వేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణుప్రసాద్, శ్రీనివాస్, గంగాధర్, రవిచంద్ర, సౌమ్య, గౌతమి, విమల్, నిఖిల్, విద్యార్థులు ఉన్నారు.

అర్హత మండలాలను కరువు ప్రభావిత జాబితాలో చేర్చాలి

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి వాస్తవంగా కరువు ప్రభావాన్ని ఎదుర్కొంటున్న అర్హత కలిగిన ప్రతి మండలాన్ని కరువు ప్రభావిత మండలాల జాబితాలో చేర్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని బిజేపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు ప్రభావిత మండలాల జాబితాలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కేవలం రెండు మండలాలను మాత్రమే చేర్చడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వినతిపత్రం ఇచ్చినవారిలో బిజేపి రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి, పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ఉన్నారు.

గ్రామ శాఖ అధ్యక్షుడిగా మహిపాల్



ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలంలోని కుస్తాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు, గ్రామ ఉపసర్పంచ్ సరికేల మహిపాల్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం గ్రామంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి నూతన అధ్యక్షుడిగా మహిపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావ్, కృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షుడు సోమ య్య, ఇతర నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాగా మహిపాల్ నియామ కం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షంవ్యక్తం చేశా రు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు అవగాహన



ప్రజాపక్షం/మల్లాపూర్ : మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ పై విద్యార్థులచే ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం జరిపించారు.ఏకో క్లబ్ మిషన్ లైఫ్ ఆదేశాలతో గ్రామంలో ర్యాలీ చేపట్టి బాధ మాత కోడి వద్ద మానవహారాన్ని నిర్వహించారు.ఎలక్ట్రానిక్ వ్యర్థాలను కాల్చడం బయట ప్రదేశంలో పారివేయడం తో కలిగే సమస్యలను ప్రజలకు వివరించారు. గ్రామంలో సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పాఠశాలలో విలువ చేశా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సు రేష్, భాస్కర్,రమేష్ ,సాజిద్, విష్ణుదివ్య, ప్రవీణ్ ,విక్రమ్ ,గ్రామస్తులు వెంకటేశ్వర్లు, కాజా ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించి ఆదుకోవాలి



ప్రజాపక్షం/మల్లాపూర్ : రాష్ట్ర ప్రభుత్వం మల్లాపూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు క్యాతం నరేష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, పంటలు పండక పోగా రైతుల నష్టపోతున్నారని ప్రభుత్వం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం సరైంది కాదని,రైతులను ఆదుకునేలా రాష్ట్ర ప్రభు త్వం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ మోడల్ స్కూల్ ఈ-వేస్ట్‌పై అవగాహన సదస్సు

ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లిలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బుధవారం ఈవేస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు) నిర్వహణపై ప్రత్యేక అవగాహన సదస్సుతో పాటు క్విజ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఈవేస్ట్ అంటే ఏమిటి, వాటిని ఎలా సేకరించాలి, సరైన పద్ధతుల్లో నిర్వహించకపోతే పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి ఎలాంటి నష్టం కలుగుతుందనే అంశాలపై అవగాహన కల్పించారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, వాటికి సంబంధించిన పనికిరాని వస్తువులను నిర్లక్ష్యంగా పడేయకుండా, ప్రత్యేక పద్ధతుల్లో సేకరించి, ప్రభుత్వం సూచించిన సంస్థలకు అందించాలని కార్యక్రమంలో వివరించారు. తద్వారా వివిధ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీలో వాటిని ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాలలో వ్యర్థ పదార్థాల సేకరణ కోసం ఏర్పాటు చేసిన ఆకుపచ్చ, నీలం, ఎరుపు, నలుపు రంగుల డస్ట్‌బిన్ల వినియోగం గురించి విద్యార్థులకు వివరించారు. తమ ఇళ్ల నుంచి ఈవేస్ట్‌ను సేకరించి పాఠశాలకు తీసుకొచ్చిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ డి.సరితా దేవి, ప్రిన్సిపల్ నగేష్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే పర్యావరణ పరిరక్షణపై బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎకో క్లబ్ విద్యార్థులు,ఎకో క్లబ్ ఇన్‌చార్జ్, ఈవేస్ట్ కోఆర్డినేటర్ సి.శివకృష్ణతో పాటు ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థి సాత్విక్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్14 విభాగం కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. చిన్న వయసులోనే క్రీడల్లో ప్రతిభ చాటుతూ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి.సరితా దేవి, వైస్ ప్రిన్సిపాల్ నాగేష్, పీడీలు అజీమ్, వినీత్‌తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థి సాత్విక్‌ను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

విద్యార్థులకు సిపిఆర్ ప్రాణరక్షక శిక్షణ

ప్రజాపక్షం/కోరుట్ల : అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు సిపిఆర్ (కార్డియోపల్మనరీ రిసిసిటేషన్) పై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమని వైద్యులు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎమ్ఏ) కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో పిఆర్‌బిఎమ్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సిపిఆర్ ప్రాణరక్షక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎమ్ఏ అధ్యక్షులు డా. వేముల రవికిరణ్,డా.గీతా ఇంద్రనీల్ విద్యార్థులకు సిపిఆర్ ప్రాముఖ్యతను వివరించారు. గుండె ఆగిపోయినప్పుడు లేదా వ్యక్తి సాధారణంగా శ్వాస తీసుకోలేని అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించి సిపిఆర్ అందించడం ద్వారా ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు.ఛాతీపై ఒత్తిడులు ఎలా ఇవ్వాలి,అత్యవసర వైద్య సహాయం ఎలా కోరాలి.ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డీఫిబ్రిలేటర్ (ఎఇడి) పరికరాన్ని ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ,విద్యార్థులకు చదువుతోపాటు ప్రాణరక్షక నైపుణ్యాలపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో స్పందించే పరిజ్ఞానం ఉంటే విలువైన ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎమ్ఏ కార్యదర్శి డా. పి. మనోజ్, కోశాధికారి డా. ముక్క ఇంద్రనీల్, ఐఎ మ్ ఎ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డా.స్వీటీ అనూప్ రావు, డా. వేముల ప్రభాకర్, డా.రాజేష్ రెగొండ, డా.పి. రమేష్,డా. గంద్ర అన్వేష్,డా.ఓద్నాల నరేష్, డా.అడెపు అనురాగ్, తదితర వైద్యులు పాల్గొన్నారు.



పురుగుమందుల పిచికారీతో నిమ్మతోటకు నష్టం



ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామానికి చెందిన రైతు పూదరి మహేష్ సాగు చేస్తున్న నిమ్మతోటకు పురుగుమందుల పిచికారీ కారణంగా నష్టం వాటిల్లినట్లు తెలియడంతో వ్యవసాయ శాఖ అధికారులు,శాస్త్రవేత్తలు స్పందించారు.జగిత్యాల మండల వ్యవసాయ అధికారి తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పొలాసకు చెందిన శాస్త్రవేత్తలు, టీఆర్‌వీకే కోఆర్డినేటర్‌తో కలిసి నిమ్మ తోటను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా నిమ్మతోటలో పురుగుమందుల పిచికారీ వల్ల జరిగిన నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేశారు. నష్టానికి సంబంధించిన వివరాలను పరిశీలించి,వినియోగించిన పురుగుమందులను సరఫరా చేసిన సంబంధిత కంపెనీ వివరాలను సేకరించారు.తదుపరి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రైతులకు పంటల సాగులో ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి తగిన సాంకేతిక సలహాలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుపతి నాయక్,టీఆర్‌వీకే కోఆర్డినేటర్ డాక్టర్ తిరుపతి, పొలాస శాస్త్రవేత్తలు డా. కె. స్వాతి, డా.వై. స్వాతి, డా. భవ్య, తాటిపెల్లి సర్పంచ్ బొలిశెట్టి గంగారెడ్డి,కోల గంగారెడ్డి, పూదరి శ్రీనివాస్,ఊరుగొండ శ్రీరామ్,కిష్ట నారాయణ,కిష్ట సత్తన్న,బక్కశెట్టి గంగాధర్,బొలిశెట్టి మహేష్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జల సంరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి ఎద్దడి నివారణకు ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు, సామూహిక ఇంకుడు గుంతలు, మురుగునీటి కాలువల చివర ఇంకుడు గుంతలు,వ్యవసాయ క్షేత్రాల్లో నీటి కుంటలు, బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ నిర్మాణాలు చేపట్టాలని డీఎల్‌పీఓ రాజేంద్ర ప్రసాద్ సూచించారు. ఈ సందర్భంగా బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంత్రి సీతక్క, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య నటరాజన్‌ల వీడియో కాన్ఫరెన్స్‌ను అధికారులు వీక్షించారు.అనంతరం ఎంపీడీఓ సీహెచ్ గణేష్,డీఎల్‌పీఓ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీఓ రామకృష్ణ రాజు, ఆర్డబ్ల్యూఎస్, నీటిపారుదల శాఖ ఏఈలు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై గ్రామాల్లో జల సంరక్షణ పనుల అమలుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.



భారతీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షురాలిగా కళావతి



ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా సాంబారి కళావతి నియమితులయ్యారు.ధర్మ సేవ,గో సేవ,ధర్మ పరిరక్షణ,ఆలయాల పర్యవేక్షణ,సమాజ సేవలో ఆమె చూపుతున్న అంకితభావాన్ని గుర్తించిన సంస్థ నాయకత్వం ఆమెకు ఈ కీలక బాధ్యతలను అప్పగించింది.సేవా నిబద్ధత,ఆలయాల పరిరక్షణలో అందిస్తున్న సహకారాన్ని పరిగణనలోకి తీసుకుని భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ నేషనల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోల శివరామకృష్ణ ఈ నియామకానికి ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ధర్మ పరిరక్షణ, గో సంరక్షణ, ఆలయాల అభివృద్ధి మరియు హిందూ ధార్మిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన సాంబారి కళావతికి సంస్థ సభ్యులు,పలువురు ప్రముఖులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంస్థ బలోపేతానికి,ధర్మ సేవకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

సంజీవ రెడ్డి కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

ప్రజాపక్షం/పెగడపల్లి : మండలంలోని ఐతుపల్లి గ్రామ ఉపసర్పంచ్ గోలి సంజీవ్ రెడ్డి తల్లి కిష్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కిష్టమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంజీవ్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకమల్లారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్,మాజీ సర్పంచ్ కొండయ్య, నాయకులు విజయ్,జానీ పాషా, పన్నాటి గంగాధర్,మడిగల తిరుపతి, ముంజ మధుకర్,రాజశేఖర్ గౌడ్, రహీం, భాస్కర్డ్, సర్పంచ్ కాశెట్టి వీరేశం, స్థానిక నాయకులు,బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే సంజయ్ పరామర్శ



ప్రజాపక్షం/మల్లాపూర్ : వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మండల కేంద్రంలోనీ బాధిత కుటుంబాల సభ్యులను డాక్టర్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బుధవారం పరామర్శించారు.ఈనెల 21వ తేదీన జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో మెరుగు రిషి (బబ్బి),కి తీవ్ర గాయాలయి కాలు తీసివేయగా ఎమ్మెల్యే సంజయ్ పరామర్శించి అండగా ఉంటానని భరోసాకల్పించారు.అదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గొట్టి పడత ప్రజ్వల్ కాలు విరిగి చికిత్స పొంది ఇంటికి రాగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస రెడ్డి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ముద్దం శరత్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు లింగస్వామి,మాజీ ఏఎంసి డైరెక్టర్ పెద్దిరెడ్డి లక్ష్మణ్,నాయకులు 8వార్డ్ మెంబర్ ముష్కరి రమేష్, భిక్షపతి, సుంకేట జీవన్ రెడ్డి,ఉయ్యాల లక్ష్మణ్, అల్లే చంద్రయ్య, ముత్యాల గంగారాజం,భూమారెడ్డి,రాజేందర్,తదితరులు ఉన్నారు.

మానకొండూర్ సొసైటీకి వ్యవసాయ పరికరాల పంపిణీ

ప్రజాపక్షం/మానకొండూర్ : మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మానకొండూర్ ఎల్ఎసీఎస్ సొసైటీకి ఏఎంసీ చైర్మన్ రెవెల్లి రాజలింగం 80 టార్పాలిన్ కవర్లు, 4 ఎలక్ట్రానిక్ వెయింగ్ మిషన్లు, 2 మాయిశ్చర్ మిషన్లు, 3 విత్తన పరిమాణం కొలిచే మిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు రాపాక రాజేశ్వర్, ముక్కెర సతీష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సాయిచరణ్

ప్రజాపక్షం/గంగాధర : గంగాధర మండల కేంద్రానికి చెందిన యువ క్రికెటర్ పుటుకం సాయిచరణ్ అండర్19 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గత కొన్ని రోజుల క్రితం కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన అండర్19 జిల్లా స్థాయి సెలెక్షన్స్‌లో సాయిచరణ్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. దీంతో ఈనెల 31వ తేదీ నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు కరీంనగర్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా సాయిచరణ్‌కు క్రికెట్ కోచ్ గంట విజయ్, పుటుకం రవీంద్రనాథ్ ఠాగూర్, వివేక్, లవకుమార్, ఉప్పి, ప్రణయ్, శ్రీకాంత్, క్రీడాకారులు, స్థానిక నాయకులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఘనంగా పిఎం శ్రీ జిల్లా స్థాయి క్రీడా పోటీలు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా బుధవారం బాలురకు కబడ్డీ,వాలీబాల్ తదితర క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్,స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమరిశెట్టి తిరుపతి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, పెద్దపల్లి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు డాక్టర్ వేల్పుల సురేందర్,కార్యదర్శి దాసరి రమేష్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ శోభారాణి,పేట రాష్ట్ర బాధ్యులు కొమురోజు శ్రీనివాస్, డాక్టర్ రవి సుల్తానాబాద్ జోనల్ కార్యదర్శి ప్రణయ్ జావేద్ కుమార్ తదితరులు హాజరయ్యారు. అలాగే కిషోర్,విష్ణు, సంధ్య, శ్రీవాణి, సదయ్య, వెంకటేష్ దొడ్ల దేవేందర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని పోటీల నిర్వహణలో సహకరించారు.

గంగాధర మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

బిజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాల రఘు



ప్రజాపక్షం/గంగాధర : గంగాధర మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాల రఘు డిమాండ్ చేశారు. బుధవారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పాల రఘు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో గంగాధర మండలం లేకపోవడం దురదృష్టకరమన్నారు. కరీంనగర్ జిల్లాలోనే అతి తక్కువ వర్షపాతం నమోదైంది గంగాధర మండలంలోనే అని అయినా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. వెంటనే గంగాధర మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోల అశోక్, సర్పంచులు దూలం కళ్యాణ్, ఎట్టపు కనుకయ్య, మల్యాల వినయ్ సాగర్, గుండెల్లి మల్లేశం, బిజేవైఎం నాయకులు ఎడవల్లి శశిధర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు నదాల భాస్కర్,ఇనుకొండ నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రేండ్ల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, మండల పార్టీ నాయకులు గాలిపెల్లి శ్రీనివాస్, పృథ్వీగౌడ్, ఆకుల మనోహర్, బైరి ప్రభాకర్ రెడ్డి, దాసరి ఆంజనేయులు, తూమ్ కరుణాకర్, శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనివాస్, కట్ల శ్రీనివాస్, వేముల గంగన్న, లక్ష్మన్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

సర్పంచ్ చొప్పరి సంపత్



ప్రజాపక్షం/ముత్తారం : క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ముత్తారం మండలం పారుపల్లి సర్పంచ్ చొప్పరి సంపత్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతో విజయవంతంగా ముగిసింది. బుధవారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో పారుపల్లి జట్టు, మంథని మున్సిపల్ పరిధిలోని బోయినపేట జట్లు తలపడ్డాయి. హోరాహోరీగా సాగిన ఈ పోరులో బోయినపేట జట్టు విజయం సాధించి ప్రథమ బహుమతిని కైవసం చేసుకోగా, పారుపల్లి జట్టు ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. విజేతగా నిలిచిన బోయినపేట జట్టుకు 20,000 నగదు బహుమతితో పాటు ఆకర్షణీయమైన షీల్డ్‌ను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే రన్నరప్‌గా నిలిచిన పారుపల్లి జట్టుకు 10,000 నగదు బహుమతిని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొప్పరి సంపత్, సీనియర్ నాయకులు పీక శంకర్, మినుగు రాజు, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, రమేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్లు చొప్పరి సాయికుమార్, బోడ పవన్, ఏడవేనా కౌశిక్‌లను అభినందించారు.

బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు

అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ లో చేరికలు



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజున పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు చుంచు సదయ్య (మాజీ సర్పంచ్),మదాసి శ్రీనివాస్ (మాజీ ఉపసర్పంచ్),చుంచు చిన్న పెద్దులు (మాజీ ఉపసర్పంచ్), పులిపాక మనోజ రాజయ్య (వార్డు సభ్యులు), ఇంట్ల నాగతేజస్విని రమేష్ (వార్డు సభ్యులు), గుమ్మడి రాజేంద్ర ప్రసాద్ (వార్డు సభ్యులు),ఆకుల సతీష్ కుమార్ (వార్డు సభ్యులు), చెప్పాల రాజేశం (మాజీ వార్డు సభ్యులు), పేరుక పోచాలు (కాపు సంఘం అధ్యక్షులు), చుంచు సారయ్య, చుంచు సంపత్ లను మరియు పలువురు వార్డు సభ్యులు, నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగ కాంగ్రెస్ పార్టీలోకి విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సబ్బితం గ్రామ సర్పంచ్, పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్ లు మరియు సింగిల్ విండో చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'బ్రేక్‌ఫాస్ట్' కార్యక్రమంతో విద్యాభివృద్ధికి తోడ్పాటు

కార్పొరేటర్ ఆకుల నర్మద నరసన్న



ప్రజాపక్షం/కరీంనగర్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆకలి తీర్చడంతోపాటు, వారి ఆరోగ్యం, విద్యాభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని చేపట్టిందని 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మద నరసన్న అన్నారు. కరీంనగర్‌లోని గౌతమ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకుల నర్మద నరసన్న మాట్లాడుతూ ఉదయం పూట విద్యార్థులు ఖాళీ కడుపుతో పాఠశాలకు రాకుండా, అల్పాహారం అందించడం ఎంతో మంచి కార్యక్రమమని అన్నారు. ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు, మార్కెట్ చైర్మన్ ఆకుల నరసన్న సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని సమర్థంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ వాజిద్, ఉపాధ్యాయుడు తేజ పాల్గొన్నారు.

ఇల్లందకుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి

ప్రజాపక్షం / ఇల్లందకుంట : భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించిన మండలాలలో ఇల్లందకుంట మండలం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇల్లందకుంట మండలాన్ని వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేశ్, ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో పారుపల్లి జట్టు, మంథని కంకణాల రవీందర్ రెడ్డి, ఇంగ్లె ప్రభాకర్, తడిగొప్పుల రమేశ్, చింతల ఐలయ్య, మట్ట పవన్ రెడ్డి, అసాల సుధాకర్, ఉప్పు దుర్గయ్య, రావుల అశోక్, తిప్పరబోయిన సమ్మయ్య, జోడు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెస్ట్ లెక్చరర్ల నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/గంగాధర : గంగాధర ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెస్ట్ లెక్చరర్ల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఆదేశాలమేరకు ఈ ఎన్నిక జరిగింది. నూతన కార్యవర్గంలో అసోసియేషన్ అధ్యక్షులుగా కొత్తకొండ రాములు, ప్రధాన కార్యదర్శిగా డా.సందెవేని తిరుపతి, ఉపాధ్యక్షులుగా నాగజ్యోతి, కోశాధికారిగా మాధవి, కార్యవర్గ సభ్యులుగా శారద, సత్యప్రకాశ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కొత్తకొండ రాములు మాట్లాడుతూ కన్సాలిడేటెడ్ వేతనం, ఉద్యోగ భద్రత సాధించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర కార్యవర్గంతో కలిసి గెస్ట్ లెక్చరర్ల సమస్యలపై పోరాడతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కన్సాలిటేటెడ్ వేతనం సాధించేందుకు, ఉద్యోగ భద్రత కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. గెస్ట్ లెక్చరర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా పని చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

పేద కుటుంబానికి అండగా వ్యాల్ల హరీష్ రెడ్డి



ప్రజాపక్షం/పెద్దపల్లి : రామగుండం నియోజకవర్గంలోని 23వ డివిజన్ మాతంగి కాలనీకి చెందిన రెడ్డి విమల అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేని విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కంకల దేవేందర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై తక్షణమే స్పందించిన హరీష్ రెడ్డి బాధిత కుటుంబానికి సహాయం అందించాలని సూచించారు.దీంతో కాలనీ వాసుల చేతుల మీదుగా కుటుంబానికి నిత్యావసర సరుకులతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం,సామాజిక బాధ్యతతో ప్రజలకు అండగా నిలవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మారుపాక రమేష్,నిర్లా వినయ్, రాచర్ల సాగర్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

నీరుకుళ్లలో శాశ్వత ఐకెపి కేంద్రం ఏర్పాటు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : గ్రామీణ రైతాంగానికి శాశ్వత సౌకర్యాలు కల్పించే దిశగా నీరుకుళ్ల గ్రామంలో శాశ్వత ఐకేపీ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గ్రామ సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ కృషి,స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ప్రభుత్వానికి చెందిన నాలుగు ఎకరాల భూమిలో ఐకేపీ కేంద్రం ఏర్పాటు చేయడం గ్రామ ప్రజల్లో హర్షాతిరేకాన్ని కలిగించింది.ఈ కేంద్రం ద్వారా గ్రామ రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా విక్రయించడంతో పాటు కొనుగోలు ప్రక్రియలు,గ్రామ అభివృద్ధి, రైతుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే ఈ ప్రక్రియలో సహకరించిన ఎంపీడీఓ, ఎంఆర్ఓ,అటవీ శాఖ అధికారులు,గ్రామ కార్యదర్శి శ్రీమతి సునీత సాగర్‌తో పాటు గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామ ప్రజలకు,రైతులకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అందించేందుకు నిరంతరం కృషి కొనసాగిస్తామని సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ స్పష్టం చేశారు.

ఘనంగా విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీ సరస్వతీ దేవి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం విద్యాసామగ్రిని పంపిణీ చేశారు.అమ్మవారి ఆశీస్సులతో సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన పుస్తకాలు, పెన్నులు, స్లేట్లను ఉచితంగాఉన్నత శిఖరాలను అధిరోహించి, జీవితంలో గొప్ప విజయాలు సాధించాలని ఆ సరస్వతీ మాతను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మేనేజర్ కుమార్



ప్రజాపక్షం / జన్నారంః బ్యాంకింగ్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కుమార్ సూచించారు. జన్నారం మండలం కలమడుగు గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్యాంకు ద్వారా అందించే వివిధ రకాల రుణాలు, బీమా పథకాలు, చెల్లింపు విధానాలు, ఖాతాదారులకు అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొంతల మల్లేష్, లింగన్న, విష్ణుమూర్తి, గౌరయ్య, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు మందమర్రి విద్యార్థిని ఎంపిక



ప్రజాపక్షం / మందమర్రిః రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు మందమర్రి తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల పదో తరగతి విద్యార్థిని జి. అనూ ఎంపికైంది. అక్టోబర్ 26న నిర్వహించిన జోనల్ స్థాయి ఫుట్ బాల్ పోటీల్లో ప్రతిభ చాటి ఆమె రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. మెదక్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొనసుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పీటీ ఉపాధ్యాయురాలు ఎం. చిన్నక్క పాల్గొన్నారు.

కుంతం సూరు వర్ధంతి సభను విజయవంతం చేయాలి

సిడం నాగోరావు

ప్రజాపక్షం / వాంకిడిః గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కొలాం సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సిడం నాగోరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంకుసాపూర్ ఆదివాసీ రవిచంద్ర నగర్‌లో గురువారం నిర్వహించనున్న కుంతం సూరు 29వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం పాలనలో గిరిజనులు ఎదుర్కొన్న అన్యాయాలపై పోరాడిన చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కొమురం భీం నాయకత్వంలో సాగిన భూహక్కుల పోరాటాల్లో కుంతం సూరు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

బాలికల విద్యాభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి

ప్రిన్సిపాల్ సుఫియానాజ్



ప్రజాపక్షం / జైనూర్ఃు బాలికల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని టీజీఎంఆర్ఎస్ జైనూర్ బాలికల గురుకులం 1 ప్రిన్సిపాల్ సుఫియానాజ్ అన్నారు. పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్–టీచర్స్ సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థినులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం ప్రోత్సహించాలని సూచించారు. వారి సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్య, వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆంగ్ల మాధ్యమ బోధనతో పాటు క్రమశిక్షణ, క్రీడలు, వ్యక్తిత్వ వికాసం, ఇతర నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. పిల్లల పాఠశాల హాజరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, క్రమశిక్షణపై దృష్టి సారించాలని కోరారు. చదువులో పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ శ్రద్ధగా చదివేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేసినప్పుడే విద్యార్థినులకు మెరుగైన భవిష్యత్తును అందించగలమని స్పష్టం చేశారు. నాణ్యమైన విద్య అందించి అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దడం ద్వారా సమాజ అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు అక్రమంగా వాడితే కేసులు

ఎఎస్ఐ రాములు



ప్రజాపక్షం / సిర్పూర్ (టి)ఃు మిషన్ భగీరథ తాగునీటిని అక్రమంగా వినియోగిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవని సిర్పూర్ (టి) ఎఎస్ఐ రాములు హెచ్చరించారు. లోనవెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కంచర్ పేట్ గ్రామ శివారులో గత కొద్ది రోజులుగా రాత్రి వేళల్లో కొందరు రైతులు మిషన్ భగీరథ పైప్‌లైన్ వాల్వ్ తెరిచి పంట పొలాలకు నీటిని తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తాగునీటిని వ్యవసాయ అవసరాలకు అక్రమంగా మళ్లిస్తున్నారని మిషన్ భగీరథ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో ఎఎస్ఐ రాములు బుధవారం కంచర్‌పేట్ గ్రామానికి వెళ్లి రైతులను విచారించారు. తాగునీటి సరఫరా పైప్‌లైన్ వాల్వ్‌లను అక్రమంగా తెరిచి ఇతర అవసరాలకు మళ్లించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రజల తాగునీటి సరఫరాకు ఆటంకం కలిగించకుండా సహకరించాలని సూచించారు. ఈ పరిశీలనలో పోలీస్ సిబ్బంది, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన అవసరం



ప్రజాపక్షం / కెరమెరిఃు శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులు పోలీస్ స్టేషన్ పనితీరు, ఆధునిక పోలీసింగ్ విధానాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ రాజు అన్నారు. బుధవారం కెరమెరి పోలీస్ స్టేషన్‌లో జడ్పి హైస్కూల్ విద్యార్థుల కోసం నిర్వహించిన ఫిజికల్ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, ఆధునిక పోలీసింగ్ విధానాలు, నేరాల నివారణ, ప్రజల భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. స్టేషన్‌లో నిర్వహించే విధులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ బాధ్యతలు, సిబ్బంది విధులు, ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియ, రికార్డుల నిర్వహణ గురించి క్షుణ్ణంగా వివరించారు. ఆధునిక పోలీసింగ్‌లో వినియోగిస్తున్న ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్, సిసిటివి నిఘా వ్యవస్థ, ఫింగర్‌ప్రింట్ గుర్తింపు వ్యవస్థ, షీటీమ్, భరోసా కేంద్రం, పోర్టెయిట్ పార్లే, బీట్ సిస్టమ్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. నేరాల నియంత్రణ, దర్యాప్తుతో పాటు మహిళలు, చిన్నారుల రక్షణలో ఈ వ్యవస్థలు కీలకంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవాలని, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించి రహదారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం 112 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని చెప్పారు. సమస్యలు ఎదురైనప్పుడు పోలీసులను నిర్భయంగా ఆశ్రయించాలని, చట్టాలను గౌరవిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. పోలీసులు, ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడం, కమ్యూనిటీ పోలీసింగ్‌ను ప్రోత్సహించడం, యువతలో పోలీసు శాఖపై విశ్వాసాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ భీమ్‌రావు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుల విధులపై విద్యార్థులకు అవగాహన

ఎస్ఐ కొమురయ్య

ప్రజాపక్షం / జైనూర్ఃు శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని ఎస్ఐ కొమురయ్య అన్నారు. సిర్పూర్ (యు) పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల విధులు, బాధ్యతలు, రక్షణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. పోలీస్ శాఖలో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, భద్రతా పరికరాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, నేర పరిశోధనలో ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పోలీస్ శాఖపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూమయ్య, శ్రీనివాస్, కానిస్టేబుళ్లు కార్లే ప్రకాష్, నాగేందర్ బాబు, వినోద్, గౌతమ్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ జిల్లా నూతన నాయకులకు సన్మానం

ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ కాంగ్రెస్ క్యాంప్ ఆఫీసులో బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో నూతన జిల్లా మైనార్టీ, ఎస్సీ విభాగాల నాయకులు మహమ్మద్ ముస్తఫా, కొత్తూరి లక్ష్మణ్, కమిటి సభ్యులను శాలువాలతో సత్కరించారు. పార్టీ బలోపేతానికి నూతన నాయకులు కృషి చేయాలని ఆడే గజేందర్ కోరారు. కార్యక్రమంలో షేక్ సిద్దాం, మునేశ్వర్, కొటేష్, రాథోడ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి

ప్రజాపక్షం/నేరడిగొండ: మండలంలోని రాయిసెంటర్ సార్మేడి ఆత్రం గంగారం ఆధ్వర్యంలో గిరిజన వీరుడు కొమురం భీమ్ 86వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. తుడుందెబ్బ నాయకులు డోలు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి, భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. కార్యక్రమంలో గ్రామాల పటేళ్లు, ప్రజా సంఘాల నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాపక్షం/బాల్కొండఃు బాల్కొండ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు ఈ వ్యర్థాల ఈ వేస్ట్ నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ సమగ్ర శిక్షా అభియాన్ మార్గదర్శకాల ప్రకారం, అక్టోబర్‌లో పాఠశాలల్లోని ఎకో క్లబ్‌ల ఆధ్వర్యంలో ఈవేస్ట్ నివారణ క్యాంపెయిన్ విస్తృతంగా జరుగుతుందని, ఇందులో భాగంగా విద్యార్థులకు కీలకమైన అంశాలపై విసృతత అవగాహన కల్పించారు. పర్యావరణానికి ముప్పు ఈ వ్యర్థాల సాధారణ చెత్తతో కలిపి పడేయటంతో వాటిలోని సీసం, పాదరసం వంటి ప్రమాదకర రసాయనాల నేల, నీరు, గాలిని ఎలా కలుషితం చేస్తాయో ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ప్రశాంత్‌కుమార్, రాంకిషన్, సురేష్‌కుమార్, శంకర్, శైలజ, రూప పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం వేలం

ప్రజాపక్షం/మోర్తాడ్ ఃు నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఈనెల 30న శుక్రవారం ఉదయం 10 గంటలకు ఒక ద్విచక్ర వాహనం వేలం వేయబడునని మోర్తాడ్ ఎక్సైజ్ శాఖ సిఐ గుండప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాటుసారా కేసులో పట్టుబడిన ఈ వాహనం వేలం వేయబడుతుందని ఇట్టి వేలం పాటలో పాల్గొనదలచిన వారు 25 శాతం ఈఎండీ చెల్లించి వేలం పాటలో పాల్గొనగలరని మోర్తాడ్ ఎక్సైజ్ సిఐ గుండప్ప తెలిపారు.

చేపూర్‌లో సిఐ పల్లె నిద్ర

ప్రజాపక్షం/ఆర్మూర్ ఃు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో మమేకమవుతూ క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ సిఐ కొండి చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం చేపూర్‌లో పల్లెనిద్ర చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిఐ కలిసి గ్రామమంతా కలియతిరుగుతూ వివిధ ప్రాంతాలను సందర్శించారు. గ్రామంలోని పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తూ స్థానికంగా నెలకొన్న పరిస్థితులపై సర్పంచ్ సారంగి శాంతికుమార్ ద్వారా ఆరా తీశారు. గ్రామస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు చేరువగా ఉండే ప్రయత్నంలో భాగంగా సిఐ చేపట్టిన ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఎస్సై రజనీకాంత్, పోలీసు అధికారి రాములు, ఉపసర్పంచ్ చరణ్, వీడీసీ అధ్యక్షులు నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుని మృతి

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి ఃు మండలంలోని ఉప్లూర్ గ్రామంలో బుధవారం రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన తూర్పాటి రాజన్న (75) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. వివరాల ప్రకారం ఉపాధిహామీ పనులు ముగించుకుని రాజన్న ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా టాటా ఇంట్రా వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజన్నకు తీవ్ర గాయాలు కావటంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. భీమ్‌గల్‌కు చెందిన టాటా ఇంట్రా వాహన డ్రైవర్ షేక్ ఆవేష్ అతివేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపటంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





భూములు లాక్కున్నారు.. అడిగితే కేసులు పెడుతున్నారు!

సింగరేణి తీరుపై నిర్వాసితుల కన్నీటి పర్యంతం, కళ్యాణి ఖని ఓపెన్ కాస్ట్ పనుల అడ్డగింత



ప్రజాపక్షం / కాసిపేటः తమ భూములు లాక్కొని ఏళ్లు గడుస్తున్నా పరిహారం ఇవ్వకపోగా, న్యాయం అడిగితే అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. కాసిపేట మండల పరిధిలోని కళ్యాణి ఖని ఓపెన్ కాస్ట్ పనులను బుధవారం భూ నిర్వాసితులు అడ్డుకుని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ పరిధిలో తమ కుటుంబాలకు చెందిన సుమారు పది ఎకరాల వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. ఈ భూమి గుండా పైప్‌లైన్ వేసేందుకు గతంలో సింగరేణి అధికారులు ప్రయత్నించగా, పరిహారం ఇచ్చేంత వరకు ఒప్పుకోబోమని అడ్డుకున్నామని గుర్తుచేశారు. ఆ సమయంలో దాదాపు 200 మంది పోలీసులు, భద్రతా సిబ్బందితో వచ్చి భయభ్రాంతులకు గురిచేసి బెదిరించారని పేర్కొన్నారు. అప్పటి సబ్ కలెక్టర్ తమ పొలాల వద్దకు వచ్చి పంటను పరిశీలించి, పూర్తి పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. స్థానిక సర్పంచ్ కూడా అధికారుల హామీ మేరకు నచ్చజెప్పడంతో పైప్‌లైన్ వేసేందుకు అంగీకరించామని చెప్పారు. పనులు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు రూపాయి పరిహారం కూడా ఇవ్వలేదని వాపోయారు. పరిహారం ఇవ్వాలని సింగరేణి యాజమాన్యాన్ని, రెవెన్యూ అధికారులను అడిగితే దొంగ పట్టాలు సృష్టించారని నిందలు మోపి నాలుగు, ఐదు అక్రమ కేసులు పెట్టారని బాధితులు ఆరోపించారు. చిన్న విషయానికే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వేధిస్తున్నారని వాపోయారు. భూమి కోల్పోయి బతుకుదెరువు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు స్పందించి న్యాయం చేయకపోతే చావడమే శరణ్యమని కన్నీటి పర్యంతమయ్యారు. జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపి, తక్షణమే నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. నిర్వాసితుల ఆందోళన విషయం తెలుసుకున్న ఓపెన్ కాస్ట్ పిఒ రాంబాబు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం ఆయన కాసిపేట తహసీల్దార్ సునీల్ కుమార్ పాండేతో ఫోన్ స్పీకర్ ద్వారా మాట్లాడించారు. గురువారం ఉదయం తహసీల్దార్ కార్యాలయానికి వస్తే సమస్యపై చర్చిద్దామని అధికారులు హామీ ఇవ్వడంతో నిర్వాసితులు ఆందోళన విరమించారు. పలువురు బాధితులు పాల్గొన్నారు.

ఆర్‌టిఐ సెక్షన్లపై పట్టుండాలి

ప్రధాన కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ः సమాచార హక్కు చట్టంలోని సెక్షన్లపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన ఆర్‌టిఐ అవగాహన సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ చట్టంపై పట్టు ఉన్నప్పుడే దరఖాస్తుదారులకు గడువులోగా పారదర్శకంగా సమాచారం అందించగలమని తెలిపారు. ఉద్యోగుల వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని, విధుల్లో జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. అనంతరం కమిషనర్లు చట్టంలోని నిబంధనలను వివరించి, అప్పీలు దరఖాస్తులపై విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మోసిన పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మెర్ల, జిల్లా కలెక్టర్ కె. హరిత, ఎస్పి నితికా పంత్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, అదనపు ఎస్పి చిత్తరంజన్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, ప్రజా సమాచార అధికారులు పాల్గొన్నారు.

మాక్ పార్లమెంట్‌లో సత్తా చాటిన మస్కాపూర్ విద్యార్థులు

స్పీకర్ గా ఖుషి, ప్రతిపక్ష నేతగా నందిని



ప్రజా పక్షం /ఖానాపూర్ ः జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన మాక్ పార్లమెంట్ పోటీలలో జెడ్పీఎస్ఎస్ మస్కాపూర్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీలలో మస్కాపూర్ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని అంకార్ ఖుషి స్పీకర్ గా అదే తరగతికి చెందిన ఐన వేణి నందిని ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు.సభను సమర్థవంతంగా నడిపించి,తన వాగ్ధాటితో అందరినీ ఆకట్టుకున్న ఖుషి జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి సాధించింది.ప్రతిపక్ష నేతగా నందిని కూడా తన వాదనలతో ప్రశంసలు అందుకుంది.విద్యార్థుల ప్రతిభను జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వేల్పూరి నర్సయ్య, సోషల్ స్టడీస్ ఫోరం ప్రధాన కార్యదర్శి భూషణ్, డీఆర్పీలు రామ్ నరేష్,రాఘవేందర్, సాయికిరణ్ కిషోర్,తదితరులు పాల్గొన్నారు.జిల్లా స్థాయిలో పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను,వారికి మార్గదర్శనం చేసిన సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుడు,గైడ్ టీచర్ కుర్ర శేఖర్ ను ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

మంచిలోనే మత్తు వెతకండి.. మత్తుకు బానిస కావొద్దు

డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్



ప్రజాపక్షం / కాగజ్ నగర్ः మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో మంచి మార్పు కోసం యువత ముందుకు రావాలని ఐఆర్‌సిఎస్ తెలంగాణ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ పట్టణంలోని పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో కొమురం భీం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ కొత్తపల్లి అనిత నేతృత్వంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులతో కలిసి నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నవోదయ ఆడిటోరియంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల వర్చువల్ ప్రసంగాన్ని విద్యార్థులతో కలిసి వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసలై విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. సమాజంలో మంచి మార్పు తీసుకురావడంలో యువత క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. మంచిలోనే మత్తు వెతకండి.. మత్తుకు బానిస కావొద్దు అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పోతురాజుల లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు హితేష్ అగ్రవాల్, పోతురాజుల మధు, పూల రఘు, పోతురాజుల రమేష్, చిప్ప రాజు, జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి



ప్రజాపక్షం / శ్రీరాంపూర్ः జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) నాయకులు డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు బుధవారం బిఎస్‌పి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం ఉద్యోగుల సహనాన్ని పరీక్షించడమేనని విమర్శించారు. ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని, నిర్లక్ష్యం వీడి ఇతర న్యాయమైన డిమాండ్లను అంగీకరించాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల్లో అధిక సంఖ్యలో బహుజనులు ఉన్నారని, వారికి సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలంటే బహుజన రాజ్యాధికారం సాధించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బిఎస్‌పిమంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల రాజేంద్రప్రసాద్, మంచిర్యాల అసెంబ్లీ అధ్యక్షుడు బండారి రాజ్‌కుమార్, మంచిర్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి పెట్టం చంద్రశేఖర్, చెన్నూరు నియోజకవర్గ ఇన్‌చార్జి దుర్గం గంగారం, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దాగం శీను, జిల్లా ఇసి సభ్యురాలు శెట్టి ప్రవళిక, పార్టీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

సిపి అంబర్ కిషోర్ ఝా

ప్రజాపక్షం / జైపూర్ः రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జైపూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డిసిపి ఎ. భాస్కర్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదాతలు అందించే రక్తం ప్రాణాలను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆరోగ్యపరంగా అర్హత ఉన్నవారు క్రమం తప్పకుండా రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని సూచించారు. శిబిరంలో రక్తదానం చేసిన ఎస్‌ఐ భూమేష్, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులను ఆయన అభినందించారు.

ఈ వ్యర్థాల డిస్పోజల్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాపక్షం/లోకేశ్వరం ः లోకేశ్వరం మండలంలోని రాజుర ప్రాథమిక పాఠశాలలో ఈ వేస్ట్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ వ్యర్థాలు,వాటిని సేకరించడం బ్లాక్ బాక్సులో వేయడం గురించి అవగాహన చేయడం జరిగిందని పిల్లల ఆధ్వర్యంలో ఈ వేస్ట్ ను సేకరించారు.పిల్లలు తమ వెంట తెచ్చిన పాడైపోయిన పాత మొబైల్ ఫోన్లు,కేబుల్స్,చార్జర్లు మరియు బ్యాటరీలు కొన్ని ఎలక్ట్రానిక్ ,కొన్ని ఎలక్ట్రిక్ వస్తువులను వరుసగా బ్లాక్ బాక్స్ లో వేయడం జరిగిందని అనంతరం పిల్లలకు చిన్న చిన్న ప్రశ్నలతో క్విజ్ పోటీ కూడా నిర్వహించారు.పోగు చేసిన ఈ వ్యర్థాల ను మండల కేంద్రంలోని ఎమ్మార్సీకి పంపుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈకో క్లబ్ ఇన్చార్జ్ టీచర్లు, సురేందర్,నతీష్,ఆనంద్,గీతా,నిఖిల, విద్యార్థులు పాల్గొన్నారు.

రజక సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు ఇవ్వండి

ఎమ్మెల్యే ని కలిసిన కల్లూరు గ్రామస్తులు

ప్రజాపక్షం/భైంసా ः తమకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్‌ను కుంటాల మండలంలోని కల్లూరు కి చెందిన రజక సంఘం సభ్యులు కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ మాట్లాడుతూ దశలవారీగా రజక సంఘ భవన నిర్మాణానికి నిధులు ఇస్తానని చెప్పారు.అందరు కలిసి ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలని సూచించారు. వారితో కాసేపు మాట్లాడుతూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట కుంటాల మండల బిజెపి నాయకులు నవీన్ తో పాటు, వార్డ్ సభ్యులు,రజక సంఘం నాయకులు ఉన్నారు.

కుచాడి శ్రీహరిరావు ఆధ్వర్యంలో పలు కుటుంబాలకు పరామర్శ

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ः నిర్మల్ పట్టణంలోని పలువురు మృతుల కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు కుచాడి శ్రీహరి రావు బుధవారం పరామర్శించారు.పట్టణంలోని బెస్తవార్‌పేటకు చెందిన విశ్రాంత సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చలివేంద్రి శ్రీహరి రావు మంగళవారం పరమపదించగా, బుధవారం వారి స్వగృహంలో కుటుంబ సభ్యులను కలసి సానుభూతి తెలిపారు.అదేవిధంగా బోయివాడ బస్ డిపో ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రవీందర్ తండ్రిగారు సోమవారం కన్నుమూయగా, వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.లబ్ధిదారుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి,గండిరామన్న ఆలయ కమిటీ చైర్మన్ కొట్టె శేఖర్, మంజులపూర్ మాజీ ఎంపీటీసీ సర్సారెడ్డి,పద్మనాభ్ గౌడ్, పాల్గొన్నారు.

పాఠశాలలో సురక్షిత్ బచ్చన్ అభయాన్ కార్యక్రమం



ప్రజా పక్షం/దిలావర్ పూర్ : సురక్షిత్ బచ్చన్ అభియాన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా న్యాయాసేవాధికార సంస్థ , పోలీస్ విభాగం మరియు షీ టీమ్స్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల,దిలావరపూర్ నందు జరిగిన బాలల సంరక్షణ, భద్రత,పిల్లల పై జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమంలో బి.సి.నిఖిత ,అడిషనల్ జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ,నిర్మల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పోక్సో చట్టం, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తతగా ఉండడం,ధైర్యంగా పిర్యాదు చేయడం గురించి వివరించారు.సైబర్ నేరాల గురించి,పాఠశాలలో ,ఇంట,బయట ఎక్కడైనా ఇబ్బందికరంగా అనిపించిన వెంటనే టీచర్లకు గానీ ,తల్లిదండ్రులకు గానీ తప్పకుండా తెలియజేయాలని సూచించారు.బయటకు చెప్పలేని వారు పాఠశాలలో ఉన్న పిర్యాదు పెట్టెలో పేపరుపై పిర్యాదు రాసి వేయాలి అని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు& మండల విద్యాధికారి పి. సదానందం, రవీందర్ ఎస్ఐ,నరేందర్ న్యాయవాది, ప్యారా లీగల్ వాలంటీర్స్ కిషన్ రావు,రాజేశ్వర్,కోర్టు సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్ టిబి అవగాహన

జిల్లా విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జాతీయ యువ జన ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ పట్టణంలోని మంజులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం హెచ్ఐవీ,ఎయిడ్స్,టీబీ (క్షయ) అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు.విద్యార్థుల్లో ఆరోగ్య స్పృహ మరియు వ్యాధులపై అవగాహన పెంపొందించేందుకు ఈ పోటీలను ఏర్పాటు చేశారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు నిర్మల్ పట్టణ మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీమతి సిద్ధ పద్మ మరియు ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సీపీఎం నాగ రాజు చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా సీపీఎం నాగ రాజు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి విజేతలుగా నిలిచిన విద్యార్థులను త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్, రాజేందర్, చట్ల శ్రీనివాస్, మోరే శ్రీనివాస్, మసియుద్దీన్,ఆశా కిరణ్,ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అకౌంటెంట్ రాజశేఖర్, సుదర్శన్, మల్లికార్జున్,తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయిలో పిఎం మాక్ పార్లమెంట్, స్పెల్ బి,ఆర్ట్ అండ్ కల్చర్ పోటీలు

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లా స్థాయి పీఎం శ్రీ మాక్ పార్లమెంట్, స్పెల్ బి మరియు ఆర్ట్ అండ్ కల్చర్ పోటీలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు కళా నైపుణ్యాలను అలవర్చుకోవాలని, ఆంగ్ల భాషపై పట్టు సాధిస్తూనే ప్రజాస్వామ్య విలువలను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా సర్సయ్య వ్యవహరించగా,న్యాయనిర్ణేతలుగా రామ్ నరేష్, సాయికిరణ్,రాఘవేంద్ర,కిషోర్,భూషణ్, వేణుగోపాల్, రతన్, రాజేశ్వర్, రవీందర్, సంజయ్, గోదావరి, సౌజన్య, శ్రీజ, రవికిరణ్,నాగరాజు,వర్మలు వ్యవహరించారు.అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు,జ్ఞాపికలను అందజేసి సత్కరించారు.మాక్ పార్లమెంట్ విభాగంలో కడెం నచ్చనిల్లాపూర్ టిజిఎస్ డబ్ల్యూఆర్ఎస్ విద్యార్థిని ఆర్.వైష్ణవి ప్రథమ,కుంటాల టీజీఎంఎస్ విద్యార్థిని ఎస్. వైష్ణవి ద్వితీయ, మస్కాపూర్ జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని ఏ. కుషి తృతీయ స్థానాల్లో నిలిచారు. స్పెల్ బి విభాగంలో పోచంపాడు టీజీ ఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ విద్యార్థిని తరుణ శ్రీ ప్రథమ, ముధోల్ టీజీ ఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ విద్యార్థిని జి. నైతిక ద్వితీయ, కుంటాల టీజీఎంఎస్ విద్యార్థి కార్తికేయ తృతీయ స్థానాలు సాధించారు.ఆర్ట్ అండ్ కల్చర్ ఫోక్ సాంగ్ విభాగంలో దస్తురాబాద్ కేజీబీవీ విద్యార్థిని జె. సాహితి ప్రథమ, నిర్మల్ హెచ్ఎస్ గర్ల్స్ విద్యార్థిని ఏ. దిశ ద్వితీయ,జామ్ టిజిఎస్ డబ్ల్యూఆర్ఎస్ విద్యార్థిని కె. అక్షర తృతీయ స్థానాలు దక్కించుకోగా, ఫోక్ డాన్స్ విభాగంలో దస్తురాబాద్ కేజీబీవీ విద్యార్థిని జి. అమూల్య ప్రథమ, జామ్ టిజిఎస్ డబ్ల్యూఆర్ఎస్ విద్యార్థిని జె. చిన్మయి ద్వితీయ, పోచంపాడు టిజిఎస్ డబ్ల్యూఆర్ఎస్ విద్యార్థిని టి. లక్ష్మి తృతీయ స్థానాల్లో నిలిచారు. పెయింటింగ్ విభాగంలో ఎల్లాపూర్ విద్యార్థిని సిహెచ్. వర్షిని ప్రథమ, కుబీర్ కేజీబీవీ విద్యార్థిని జె. నందిని ద్వితీయ, లక్ష్మణ్ చందా జడ్పిహెచ్ఎస్ విద్యార్థిని పి. చందన తృతీయ స్థానాలు పొందిగా,క్రాఫ్ట్ విభాగంలో కుబీర్ కేజీబీవీ విద్యార్థిని ఈ. దీప ప్రథమ,లక్ష్మణ్ చందా జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని వి. మహిక ద్వితీయ,దిలావర్పూర్ జడ్పిహెచ్ఎస్ విద్యార్థి ఎస్.కే. రియాన్ తృతీయ స్థానాల్లో నిలిచారు.



ఎబివిబి భైంసా నూతన నగర కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/భైంసా : అఖిల భారతి విద్యార్థి పరిషత్ భైంసా శాఖ ఆధ్వర్యంలో స్థానిక గురుకృపా కాలేజీలో 150 ఇయర్స్ ఆఫ్ వందేమాతరం కార్యక్రమం నిర్వహించి,అనంతరం నగర కమిటీని ప్రకటించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కన్వీనర్ నితీష్ ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్ కో కన్వీనర్ బుదారి గంగా ప్రసాద్ మాట్లాడుతూ పూర్తి వందేమాతర గీతం ఆలపించడం వల్ల మన లోపల దేశభక్తి ఇంకా పెరుగుతుందని,భారత దేశంలో ఉన్నాం కాబట్టి భారతమాతను,దుర్గామాతగా,సరస్వతిగా కొలిచే గీతం వందేమాతర గీతం,అలాంటి వందేమాతర గీతాన్ని మనమందరం పూర్తిగా నేర్చుకోవాలని కోరారు.అదేవిధంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ అని వారు చెప్పారు.విద్యారంగ సమస్యల పట్ల అఖిల భారతి విద్యార్థి పరిషత్ అనునిత్యం ముందుంటుందని ఏ విద్యార్థికి ఆపద వచ్చిన కులమత భేద తారతమ్యం లేకుండా సమస్యలను పరిష్కరించే విధంగానే ముందుకు సాగే ఏకైక ఆర్గనైజేషన్ అఖిల భారతి విద్యార్థి పరిషత్ అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన నగర కమిటీని ప్రకటించారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నగర కార్యదర్శిగా విశాల్ నగర ఉపాధ్యక్షులుగా కీర్తన.నగర సంయుక్త కార్యదర్శి రామ్ ఫైజాన్ హారిక,అక్షయ వైస్ ప్రెసిడెంట్,రూప,వరుణ్,అంకుష్ , గంగోత్రి ఖేల్ కన్వీనర్,రాణి ఖేల్ కో కన్వీనర్,ప్రణీత కాలమంచ కో కన్వీనర్, .మారుతి కో కన్వీనర్ అంకుష్ కన్వీనర్,సోషల్ మీడియా కన్వీనర్ కార్తిక్,కో సోషల్ మీడియా కన్వీనర్ రితేష్ ఎన్ని కోవడం జరిగిందివివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



కెఎన్ఎం 1638 వరి ఫౌండేషన్ విత్తనోత్పత్తి క్షేత్ర ప్రదర్శన



ప్రజాపక్షం /దిలావర్‌పూర్ : మండలం లోని బస్సపల్లి గ్రామంలో వారి సమక్షంలో నాబార్డు వారి సహకారంతో స్థిర వ్యవసాయం కొరకు విత్తన సహకార సంఘాల బలోపేతంలో భాగంగా కెఎన్ఎం 1638 1638) వరి ఫౌండేషన్ సీడ్ రైతు క్షేత్రంలో క్షేత్ర దినోత్సవం.ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీ కె. రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ.. కెఎన్ఎం 1638 రకం వరిని రెండు సీజన్లలో (వానకాలం,యాసంగి) సాగు చేసుకోవచ్చని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చిన 7 రకాల్లో ఇది ఒకటని,ఈ రకం మంచి దిగుబడితో పాటు అద్భుతమైన వంట నాణ్యత కలిగి ఉంటుందని వివరించారు.రైతు గంగారెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ సీడ్ వినియోగించడం వల్ల క్షేత్రంలో విత్తన స్వచ్ఛత చాలా బాగుందని,ఎలాంటి బెరుకులు (కల్తీ మొక్కలు) లేకుండా ఏకకాలంలో వెన్ను రావడం, గింజ కట్టడం జరిగిందని తన అనుభవాన్ని పంచుకున్నారు.ఆర్మూర్ నుంచి విచ్చేసిన సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ శ్రీ నగేష్ కమ్మరి రైతు క్షేత్రాన్ని పరిశీలించారు. గతంలో సాగు చేసిన ఆర్ఎన్ఆర్ లేదా 1010 వంటి ఇతర రకాల బెరుకులు ఏమైనా కనిపిస్తే వెంటనే వాటిని ఏరివేయాలని రైతులకు సూచించారు. అలాగే గట్లు ఎల్లపుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, చీడపీడల నియంత్రణకు తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు.పాల్గొన్న ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రాజశేఖర్ రెడ్డి, సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ శ్రీ నగేష్ కమ్మరి, రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త శ్రీ కె.రాహుల్ విశ్వకర్మ, రైతు గంగారెడ్డి తో పాటు గ్రామానికి చెందిన పలువురు ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

పాడైన ఎలక్ట్రానిక్ వస్తులను విద్యార్థులు పాఠశాలకు తీసుకురావాలి



ప్రజా పక్షం /దిలావర్ పూర్ : ఎకనామిక్స్ క్లబ్ మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల యొక్క ఇండల్లో ఉపయోగంలో లేనటువంటి ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలను పాఠశాలకు తీసుకురావాలని చెప్పడం జరిగింది.ఈ వ్యర్థాలు ఎక్కడంటే అక్కడ పాడేయడం వలన వాటిలో ఉండే రాసాయనాలు భూమిలో చేరి భూమిని కలుషితం చేసి పంటలు పండకుండా జరిగే ప్రమాదముంది బ్యాటరీలలో ఉండే పాదరసం,సీసం, లిథియం భూమిలోకి వెళ్లి నీరు నేల కలుషితమైతాయి. కాల్చితే విషవాయులు గాలిలో చేరి వ్యాధులను కలుగజేస్తాయి. కాబట్టి బాధ్యతగా ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగంగాఈ వ్యర్థాలను విద్యార్థుల ద్వారా పాఠశాలకు పంపిస్తే పాఠశాల నుండి రీసైకిలింగ్ సెంటర్ కు పంపించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి పి సదానందం,పాఠశాల ఎన్జిసి కోఆర్డినేటర్ సల్ల పోశెట్టి,ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ పట్టణంలో జరిగే రైతు గర్జన సభనువిజయవంతం చేయండి

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ప్రజాపక్షం/బోథ్ : ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం పట్ల వారికి భరోసా కల్పించడానికి మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో మేరకు నవంబర్ 1వ తేదీన ఆదిలాబాద్ డైట్ కాలేజి మైదానంలో సాయంత్రం 5 గంటలకు నిర్వహించే రైతుగర్జన సభకుకేటీఆర్ హాజరవుతున్నారు. ఈ సందర్భంగా రైతు గర్జన సభకు సంభందించి హలో రైతు ఛలో ఆదిలాబాద్ పోస్టర్ ను మాజీ మంత్రి జోగు రామన్న,మాజీ విప్ బాల్క సుమన్ కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆవిష్కరించారు. మళ్ళీ కాంగ్రెస్ పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరగడం బాధాకరమని అన్నారు.ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను కేటీఆర్ కలవనున్నారన్నారు.అనంతరం డైట్ మైదానాన్నిసందర్శించి పనులని పరిశీలించారు.జిల్లాలోని ప్రతీ రైతు నవంబర్ 1వ తేదీన రైతు గర్జన సభకు హాజరుకావలన్నారు.

పెంబి మండలాన్ని కరువు ప్రభావిత ప్రాంతంగా ప్రకటించాలి బిజెపి

ప్రజాపక్షం/పెంబి : పెంబి మండలాన్ని కరువు ప్రభావిత మండలంగా గుర్తించి, అధికారికంగా ప్రకటించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరుతూ ఎమ్మార్వో ధ్రువ లక్ష్మణ్ గారికి మండల బిజెపి నాయకులు మేమందరం ఇచ్చారు.వర్షాభావ పరిస్థితులు,సాగునీటి కొరత, పంటల,దిగుబడులు తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన రైతులకు పంట నష్టపరిహారం, పంటల బీమా ప్రయోజనాలు,ఇతర ప్రభుత్వ సహాయాలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

మా ప్రధాన డిమాండ్లు : పెంబి మండలంలోని కరువు పరిస్థితులపై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించాలి.మండలాన్ని కరువు ప్రభావిత ప్రాంతంగా గుర్తించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి. అర్హులైన రైతులకు పంట నష్టపరిహారం, పంటల బీమా ప్రయోజనాలు అందించాలి. రైతులకు అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని త్వరితగతిన అందించాలి. మండల అధ్యక్షులు ఐదు వెంకటేష్, మండల నాయకులు దానపునేనిచైతన్య,పుప్పాల రవి,బైరెడ్డి రాజేందర్,రాజబాబు, కృష్ణ రెడ్డి,చింతకింది రాజేందర్,నగేష్, రాంసింగ్,శ్రీనివాస్,మహేందర్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

కల్వల ప్రాజెక్టును పునర్నిర్మించాలి

ప్రభుత్వానికి విశారదన్ మహారాజ్ డిమాండ్

ప్రజాపక్షం/శంకరపట్నం: మండలంలోని గండి పడిన కల్వల ప్రాజెక్టును వెంటనే పునర్నిర్మించాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఆయన తెలంగాణ రక్షణ సేన పార్టీ మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జ్ చెన్నమల్ల చైతన్య,జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ నాయకులతో కలసి కల్వల ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు ఆయకట్టు కింద 90 శాతం మంది బడుగు,బలహీన వర్గాలకు చెందిన చిన్న సన్నకారు రైతులే సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు.కల్వల ప్రాజెక్టుపై ఆధారపడి సుమారు 70 మత్స్యకారుల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు.ప్రాజెక్టులోకి వచ్చే వరద నీరు గేట్ల ద్వారా బయటకు వెళ్లే విధంగా రీడిజైన్ చేసి,న్యాయ్యతా ప్రమాణాలతో పునర్నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రాజెక్టు పునర్నిర్మాణం పూర్తయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భద్రయ్య,సమ్మయ్య,తెలంగాణ రక్షణ సేన మానకొండూర్ నియోజకవర్గం మహిళ విభాగం అధ్యక్షురాలు యండి సల్మా,శంకరపట్నం మండల అధ్యక్షుడు రంజీత్,నాయకులు జైపాల్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్,మండల అధ్యక్షుడు ప్రశాంత్,జిల్లా అధ్యక్షులు తాళ్ల సరేష్,ఉపాధ్యక్షులు గాజుల రవి,సదానందం,నాగరాజు.వినయ్,బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిలు,పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

ఎస్పి మహేష్ బి గితే

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : ప్రజల సంక్షేమం, రక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ నుంచి బతుకమ్మ ఘాట్ వరకు 2 కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల ఆశయ సాధన కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అమరవీరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు పోలీసుల సేవలు, విధి నిర్వహణలో వారు ఎదుర్కొనే సవాళ్లపై ప్రజల్లో అవగాహన కల్పించడమేనన్నారు. ఈ 2కె రన్‌లో డిఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సిఐలు శ్రీనివాస్, నాగేశ్వర్ రావు, వెంకటేశ్, ఆర్ఐ మధుకర్, ఎస్సైలు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, వాకర్స్ పాల్గొన్నారు.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాపక్షం/దిల్వార్‌పూర్ : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 27వ తేదీన నిర్మల్ జిల్లా దిల్వార్ పూర్ మండలంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్‌లో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం, నూతన కార్యవర్గ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.ఈ సమావేశానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు ఖో ఖో క్రీడా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.సర్వసభ్య సమావేశంలో సభ్యులందరి ఆమోదంతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన కార్యవర్గ వివరాలు:చైర్మన్: గంద్రత్ ఈశ్వర్ (మాజీ మున్సిపల్ చైర్మన్, నిర్మల్)అధ్యక్షుడు నిమ్మల శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల కృష్ణకోశాధికారి, గౌరు శంకర్‌వీరితో పాటు ఐదుగురు ఉపాధ్యక్షులు,ఐదుగురు సహాయ కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధికారుల పరిశీలనలో పారదర్శకంగా ఎన్నికలు:ఈ ఎన్నికల కార్యక్రమానికి తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ కోశాధికారి జి.ఏ. విలియం రాష్ట్ర పరిశీలకుడిగా వ్యవహరించారు. ఎన్నికల అధికారిగా అడ్వకేట్ ఎస్. నరేందర్, స్పోర్ట్స్ అబ్జర్వర్‌గా నిర్మల్ జిల్లా యువ



జన మరియు క్రీడల అధికారి (శ్రీకాంత్ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ పరిశీలకుడిగా కో రెడ్డి పార్థసారథి బాధ్యతలు నిర్వర్తించారు.ఈ కార్యక్రమంలో లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్‌తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పలు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్రీడా ప్రతినిధులు పాల్గొన్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఖో ఖో క్రీడను మరింత అభివృద్ధి చేయడం,గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రావీణ్యతను వెలికితీసి క్రీడాకారులను ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో ఈ నూతన కార్యవర్గం ముందుకు సాగాలని పలువురు ప్రముఖులు మరియు క్రీడాభిమానులు ఆకాంక్షించారు.

ప్రభుత్వం పిఆర్‌సి నివేదిక తెప్పించి అమలు చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలి

ఎస్‌టియు టియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్

ప్రజాపక్షం/బోధ్ : ప్రభుత్వం పి.ఆర్.సి. నివేదిక తెప్పించి వెంటనే అమలు చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం మరింత జాప్యం చేయకుండా కార్యాచరణ ప్రారంభించాలని కోరారు.బుధవారం బోధ్ లోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలోఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో జీవో 190 ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంప్లాయిస్ నూతన హెల్త్ స్కీమ్ పారదర్శకంగా అమలు చేయాలని, క్షేత్ర స్థాయిలో నెలకొన్న ఇబ్బందులు తొలగించాలని అధికారులను కోరారు. సిపిఎస్ రద్దుపై అధ్యయన కమిటీ వేయాలని, డీఏస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ లో పనిచేస్తున్న పండిట్,పీఇటీ లను వెంటనే అప్ గ్రేడ్ చేయాలని,ఎయిడెడ్, మోడల్, గురుకులపాఠశాలలఉపాధ్యాయులకు 010 హెడ్ ట్రెజరీల ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు.రేషనలైజేషన్ జీవో 25 ను తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష, గిరిజన సంక్షేమ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందికి మినిమం టెంస్కేల్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు యం.పర్వత్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు మూగ శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు జాదవ్ అశోక్ కుమార్, బి. రవీంద్ర, పుప్పాల నరేందర్,చిల్క విలాస్, సుమేర్ పాష,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య,భూమేశ్ పాల్గొన్నారు.



మానకొండూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజాపక్షం/మానకొండూర్ : మానకొండూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్‌వరంగల్ ప్రధాన రహదారిపై బిజేపి నేతలు బుధవారం ధర్నా చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో బిజేపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బిజేపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. వెంటనే మానకొండూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



సీనియర్ మహిళా కబడ్డీ పోటీలకు కృష్ణవేణి పాఠశాల విద్యార్థుల ఎంపిక



ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల : 73వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా కబడ్డీ పోటీలకు సిరిసిలిల జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఎన్. రిష్మిక, టి.శాశ్విత, బి.ఆశ్రిత రెడ్డిలు ఎంపిక య్యారు. వీరు అక్టోబర్ 28 నుంచి 30 వరకు ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఆడనున్నారని కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి సెక్రటరీ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల స్కూల్ ప్రిన్సిపల్ పల్లె రాజురెడ్డి, వైస్ ప్రిన్సిపల్ పల్లె ఉమ, అకడమిక్ ఇంచార్జి షాహిద్ హర్షం వ్యక్తం చేశారు. వారిని అభినందించారు. ఎంపిక కావడానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు బాబు, నవీన్‌లను యాజమాన్యం అభినందించారు.

చొప్పదండిని కరువు మండలంగా ప్రకటించాలి

బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి

ప్రజాపక్షం / చొప్పదండి : చొప్పదండి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులు, రైతు కూలీలు, చేతివృత్తుల వారిని ఆదుకోవాలని బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బిజేపి రూరల్ మండల అధ్యక్షుడు మొగిలి మహేశ్ ఆధ్వర్యంలో బిజేపి నాయకులు చొప్పదండి డిప్యూటీ తహసీల్దార్ సర్దార్ మన్‌మిత్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్సీమోర్చా జిల్లా అధ్యక్షుడు బత్తుల లక్ష్మీ నారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు గొల్ల గట్టయ్య, మండల ప్రధాన కార్యదర్శులు జిట్ట కుమార్, కొమ్ము రమేశ్, ఎడ్ల సురేశ్, చల్ల అనూష్, సీనియర్ నాయకులు తోట కోటేశ్, బైరగోని కిట్టుగౌడ్, తిరుపతి గౌడ్, జక్కుల శంకర్, తాటికొండ కుమార్, రాపెల్లి శ్రీనివాస్, మంచికట్ల మల్లేశ్, కల్లెం మనీష్ రెడ్డి, అమరకొండ తిరుపతి, గుండె వెంకటేశ్, గుర్రం సమరసింహారెడ్డి, సాదుల రమేశ్, సుధాకర్, పోలోజి వెంకటరమణ, అఖిల్, లింగంపల్లి కళ్యాణ్, రాములు, మడ్డి పరశురాములు, రాజేందర్, పోరండ్ల రవీందర్ పాల్గొన్నారు.

కన్నాపూర్ రైతు వేదికలో ఖేత్ బచావో అభియాన్ అవగాహన

ప్రజాపక్షం/శంకరపట్నం: మండల పరిధిలోని కన్నాపూర్ గ్రామ రైతు వేదికలో బుధవారం ఖేత్ బచావో అభియన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జమ్మికుంట కేవీకే శాస్త్రవేత్త వేణుగోపాల్,మండల వ్యవసాయ అధికారి వేంకటేష్ హాజరై రైతులకు అవగాహన కల్పించారు.ఎల్ నినో పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నీరుపంటల సంరక్షణ,నేల ఆరోగ్యంపై సూచనలు చేశారు.ఈ సీజన్‌లో వరి వద్దని,తక్కువ కాలపరిమితి,తక్కువ నీటితో పండే అపరాలు,నూనె గింజలు,ఆరుతడి పంటలు వేయాలని సూచించారు.అయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ప్రోత్సాహకాలను వివరించారు.అనంతరం క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూనె రమ,ముత్తారం సర్పంచ్ మారవేణి రాజయ్య,ఏఈవో సునంద,అయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ జాకీర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న వ్యక్తులకు వీల్‌చైర్, పరికరాలు పంపిణీ

ప్రజాపక్షం / కొత్తపల్లి : ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విభిన్న సామర్థ్యం గల వ్యక్తులకు వీల్ చైర్, చేతి కర్రలు, పరికరాలు అందజేశారు. కరీంనగర్ లోని లయోల మహిళా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేశ్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ సిస్టర్ జిస్సీ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిగతావారికి మీరేమీ తక్కువ కాదని ఏదైనా సాధించగలమనే నమ్మకంతో ముందుకు సాగాలని సూచించారు. లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిరణ్, సిస్టర్ అరుణ, లీగల్ అడ్వైజర్ మహేశ్, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం,శ్రీనివాస్ రెడ్డి, రమేశ్, రూప, స్రవంతి, మౌనిక, జమున, పద్మ, సరిత, విజయతోపాటు 106 మంది పాల్గొన్నారు.

కాళేశ్వరం జలాలను ఎత్తిపోసి ఎండిపోతున్న పంటలను కాపాడాలి

డాక్టర్ దాసరి మమతా రెడ్డి

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : కాళేశ్వరం జలాలను వినియోగించి ఎండిపోతున్న పంటలను తక్షణమే కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన సైకిల్ యాత్రకు పెద్దపల్లి మాజీ మున్సిపల్* చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి సంఘీభావం తెలిపారు.పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, రామగుండానికి చెందిన బొద్దు రవీందర్ ఆధ్వర్యంలో మేడిగడ్డ నుండి ప్రారంభమైన ఈ యాత్రను ఆమె ప్రారంభించారు.పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కాళేశ్వరం నీటిని విడుదల చేయాలి : ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కన్నెపల్లి పంప్‌హౌస్‌లో సుమారు 2 టీఎంసీల నీరు అందుబాటులో ఉందనీ, ప్రభుత్వం నీటి లభ్యతపై స్పష్టతనిచ్చి, వెంటనే సాగు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని,కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ వ్యవసాయ రంగానికి వరప్రదాయినని ,ప్రాజెక్టు నిర్వహణలో రాజకీయాలు పక్కనబెట్టి రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యమివ్వాలని ఆమె డిమాండ్ చేశారు.